విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 13, ఏప్రిల్ 2025

హేతుబద్దీకరణ వల్ల గెస్ట్ లెక్చరర్లకు ఆత్మహత్యే శరణ్యం

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్ లెక్చరర్స్‌కు హేతుకద్దీకరణ వల్ల ఆత్మహత్యలే శరణ్యమని గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షుడు గంగాధర అన్నారు. ప్రభుత్వ అనుమతితో రెన్యువల్ అయిన 957 మంది రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం పనిచేస్తున్నారని తెలిపారు. సమస్యల పరిష్కరించాలని జిల్లా వృత్తి విద్యా అధికారికి శుక్రవారం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హేతుబద్ధీకరణ వలన గెస్ట్ లెక్చరర్స్ 957 మంది కుటుంబాలు రోడ్డు పడతారని తెలిపారు. వీరందరీని తొలగించి నట్లైతే ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో విద్యార్థులకు ఐదు సంవత్సరాల పాటు ఏ విధమైన టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ ఇవ్వలేదు. అలాగే మధ్యాహ్న భోజనం పథకం కూడా అమలు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వ వచ్చిన తర్వాత విద్యార్థులకు టెస్ట్ బుక్స్ నోట్ బుక్స్ పంపిణీ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయుటంతో కళాశాలలో హాజర శాతం కూడా పెరుగుతాయన్నారు. గెస్ట్ లెక్చరర్ల భవిష్యత్తు దృష్ట్యా విద్యాశాఖ మంత్రి స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హేతుబద్ధీకరణ ప్రక్రియను రద్దు చేయాలని కోరారు. ట్రెజరర్ చౌడన్న అశోక్, శివయ్య. విజయ్, చిరంజీవి పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యం

విశాలాంధ్ర,కనేకల్ : కణేకల్ ప్రభుత్వ ఆసుపత్రి టిబి యూనిట్‌లో, డాక్టర్ నిరీష, డాక్టర్ రాజు, డాక్టర్ హర్షవర్దన టిబి యూనిట్ వైద్యాధికారి ఆధ్వర్యంలో శుక్రవారం క్షయవ్యాధి సంక్రమణ పరీక్ష, సివై, టిబి చర్మ పరీక్ష (క్షయ సోకిన రోగితో పాటు నివసించే వ్యక్తులకి చేయు వైద్య పరీక్షలను) ప్రారంభించారు. ఈ వైద్యపరీక్షలను సమర్థవంతగా అమలు అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు. టీబీ ల్యాబ్ సూపర్వైజర్ ఎం. కే.సత్యనారాయణ మాట్లాడుతూ భారత ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన ఈ క్షయ పరీక్ష రోగులకు చాలా ఉపయోగపడుతుంది అన్నారు. టిబి ట్రీట్మెంట్ సూపర్వైజర్ జె.అశోక్ మాట్లాడుతూ ఈ పరీక్షలో సంక్రమణ నిర్ధారణ అయితే టీబీ జబ్బు రాకుండా ముందస్తుగా మందులను ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుందని తెలియజేశారు.

అత్యాచారానికి గురైన బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నార్పల: మండల కేంద్రంలో శుక్రవారం అత్యాచారానికి గురైన బాధితురాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరామర్శించారు. అనంతపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సఖి కేంద్రంలో చికిత్స తీసుకుంటున్న మైనర్ బాలికను శనివారం హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించారు.బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు. నిందితుడిని కఠినంగా శిక్షించేలా పోలీసులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి ఇంటి పట్టాను త్వరలో అందజేస్తామని హామీ ఇచ్చారు. దుర్ఘటన జరిగిన 3 గంటల్లోనే పోలీసులు నిందితున్ని పట్టుకొని రిమాండ్‌కు తరలించారని తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలు చేస్తే కూటమి ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. నిందితుడికి కఠినంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

ఈకేవైసీ చేయించుకోవాలి ..

విశాలాంధ్ర, గుంతకల్: మండలంలోని ప్రతి రైతు, రేషన్ కార్డులో ఉన్న ప్రతిఒక్కరూ సంబంధిత వీఆర్‌ఓను కలిసి తమ భూమికి సంబంధించి పట్టాదారు పాస్‌బుక్.. ఆధార్ అనుసంధానం చేసుకోవాలని తహసీల్దార్ రమాదేవి అన్నారు. తన గ్రామ లేదా వార్డు ఎఫ్‌పి షాప్ డీలర్ వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకోవాలని.. చదువుల నిమిత్తం వృత్తిరీత్యా వేరే ప్రదేశాలలో ఉండు ప్రతి కార్డులోని సభ్యులు రెండవ శనివారం ఆదివారం, సోమవారం సెలవు దినాలుగా ఉన్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకేవైసీ చేయించుకోకుంటే రేషన్, సంక్షేమ పథకాలకు అనర్హులు అవుతారని వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్వో కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీధరగట్టు గ్రామంలో కాయగూరల మార్కెట్ ప్రారంభం

విశాలాంధ్ర, బొమ్మనహాళ్ : మండలంలోని శ్రీధరఘట్ట గ్రామస్తుల ఇబ్బందులు గమనించి శనివారం టిడిపి నాయకుడు సాగర రవిచంద్ర వారపు సంత కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయించారు. కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపిటిసి తిప్పేస్వామి, మల్లికార్జున, లింగప్ప, రమేష్, నాగరాజు, మారుతి, పురందర, డాక్టర్ రఫీ, చాకలి హనుమంతు, ఇస్మాయిల్, పోతప్ప, సందీప్, ఆనంద్, వెంకటేష్, ఉమేష్, రంజాన్ పాల్గొన్నారు.

22 వరకు పోషణ పక్వాడా

విశాలాంధ్ర, డీ.హీరేహాల్ : మండలంలోని ఓబులాపురం గ్రామంలో ప్రతి అంగన్వాడీ సెంటర్లో ఈ నెల 8వ తేదీ నుంచి 22 వ తేదీ వరకు ప్రతిరోజు పోషణ పక్వాడ ప్రోగ్రాం జరుగనుందని శనివారం సిడిపిఓ పద్మావతి వివరించారు. మొదటి 1000 రోజుల గర్భ దశ నుండి 2 సంవత్సరాల వరకు సంరక్షణపై శ్రద్ధ వహించుట.. పిల్లల్లో పోషకాహార లోపం నివారణ వల్ల పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవన శైలిపై తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నాగరత్న అంగన్వాడి టీచర్ శరణమ్మ రూప బసమ్మ, శ్రావణి గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు

విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశం..

విశాలాంధ్ర, గుత్తి : ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో ప్రెసిడెంట్ అబూబాకర్, అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెన్షనర్ల సమస్యల గురించి ప్రెసిడెంట్ అబూబాకర్, అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు మాట్లాడుతూ ఇంతవరకు రావాల్సిన డీ.ఏలు ఇవ్వలేదు.. 12వ పీఆర్‌సీ, ఐ.ఆర్.కానీ ఇంతవరకు ప్రకటించలేదన్నారు. గత నెలలో కేంద్ర ప్రభుత్వం పెన్షన్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిందని.. పెన్షన్ సవరణ బిల్లు ఏప్రిల్ 01 నుంచి అమల్లోకి రానుండటంపై పెన్షనర్స్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్, వైస్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, సెక్రెటరీ రామ్ మోహన్, అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు పెన్షనర్స్ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో చిచ్చరపిడుగులు

- బైపీసీలో నిత్యశ్రీకి కాలేజీలో రెండో స్థానం
- అమ్మకు అంకితం ఇస్తానన్న నిత్యశ్రీ

విశాలాంధ్ర-రాప్తాడు : ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాల్లో రాప్తాడుకు చెందిన సాకే ఉమాదేవి, విశాలాంధ్ర విలేకరి కమ్మూరు శీనా దంపతుల కూతురు బుడగల నిత్యశ్రీ 440 మార్కులకు గానూ ఉత్తమ ప్రతిభ కనబరచి 428 మార్కులు తెచ్చుకుని కళాశాలలో బైపీసీ గ్రూపులో రెండో స్థానంలో నిలిచింది. చిలమత్తూరు మండలం టేకులోడు మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ చదువుతోంది. అయితే నిత్యశ్రీ అమ్మ సాకే ఉమాదేవి పరీక్షలు రాసేటప్పుడు అనారోగ్యంతో ఉందని తెలిసినా కూడా పట్టుదలతో మొదటి సంవత్సరం పరీక్షలు రాసి అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఉత్తీర్ణత సాధించింది. గత నెల మార్చి 21వ తేదీ అనారోగ్యంతో సాకే ఉమాదేవి మరణించింది. తన సంతోషాన్ని అమ్మతో పంచుకోలేకపోవడం బాధగా ఉందని నా మార్కులను అమ్మకు అంకితమిస్తున్నట్లు నిత్యశ్రీ తెలిపారు.

జిల్లాలో రెండోస్థానంలో బొమ్మనహాళ్

విశాలాంధ్ర, బొమ్మనహాళ్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశల ఇంటర్ ఫలితాల్లో జిల్లాలోని రెండోస్థానంలో నిలిచింది. కేజీబివి మూడోస్థానంలో వచ్చింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సం వత్సరం విద్యార్థులు 216 మందికి గాను 151 మంది పాసై 70 శాతం ఉత్తీర్ణత సాధించారు. రెండవ సంవత్సరంలో 203 మందికి గాను 191 మంది పాసై 945శాతం ఉత్తీర్ణత సాదించారని ప్రిన్సిపల్ మోహన్ కుమార్ తెలిపారు. ఈ కళాశాలో పస్‌ఇయర్ సీఈసీ గ్రూఫ్ సుస్మీత 413 మార్కులు సాధించింది. సెకెండ్ ఇయర్లో ఎంపీసీ గ్రూప్లో గౌరమ్మ 922 మార్కులు, బైపీసీ గ్రూప్లో శ్రావణి 961 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. కేజిబివి సీఈసీ గ్రూప్ లో ఫస్ట్‌ఇయర్లో 36 మందికి గాను 30 మంది ఉత్తీర్ణత సాధించారని, సెకెండ్ ఇయర్లో 34 మందికి గాను 32 మంది బాలికలు, సాయికీర్తన 854, లావన్య 828, ఐశ్వర్య 828 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ కమలమ్మ తెలిపారు.

కస్తూర్బా విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర, బెలుగుప్ప : మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో 35 మంది విద్యార్థులకు గాను 28 మంది పాసై 80 శాతం సాధించారు. సెకండ్ ఇయర్ 29 మంది గాను 28 మంది పాసై 97 శాతం సాధించారని ఎస్ఓ నాగరత్నబాయి తెలిపారు. ఇంటర్ సెకండ్‌లో జూలీకి 909 మార్కులకు 890 మార్కులు మేఘనకు 884 మార్కులు మార్కులు వచ్చాయని తెలిపారు. ఎంఈఓ మల్లారెడ్డి అభినందించారు.

అయేషా ప్రతిభ..

విశాలాంధ్ర కనేకల్. కణేకల్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం వచ్చిన ఇంటర్ ఫలితాలలో రాయదుర్గం నియోజవర్గంలో కనేకల్ గ్రామానికి చెందిన అబ్దుల్ రౌఫ్ కుమార్తె బిస్మిల్ల అయేషా వేయి మార్కులకు గాను 976 మార్కులు సాధించింది. అయేషా జిల్లా వ్యాప్తంగా రెండవ స్థానంలోనూ నియోజకవర్గ మొదటి స్థానంలోనూ ఫలితాలు సాధించి కార్పొరేట్ కాలేజీలకు దీటుగా గవర్నమెంట్ కాలేజీలు కూడా ఉన్నాయని నిరూపించింది. పెద్ద దేవర అమీనా ఫిజా. వేయి మార్కులకు 970 మార్కులు సాధించాడు. అలాగే షేక్ శెక్షావలి 1000 మార్కులకు గాను 967 మార్కులు సాధించాడు.ఇంటర్ మొదటి సంవత్సరంలో ఆదినారాయణ కుమార్తె పూజారి అర్చన 470 మార్కులు గాను 459 మార్కులు సాధించి కాలేజీ ప్రథమ స్థానంలో నిలిచింది, అలాగే ఇల్లూరు గోపీచంద్ 470 గాను 451 మార్కులు సాధించారు. అలాగే పిఎండి యూసబ్ 470 మార్కులు గాను 448 మార్కులు వచ్చాయి. ప్రిన్సిపాల్ ఆంజనేయులు కాలేజీ సిబ్బందితో కలిసి విద్యార్థులను, అలాగే లెక్చరర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కస్తూరిబాయి బాలికల రాణింపు

విశాలాంధ్ర, పామిడి : కస్తూరిబాయి జూనియర్ కళాశాలకు చెందిన 31 మంది ఇంటర్ పరీక్షలు రాయగా అందులో 15 మంది ఉత్తీర్ణత అయ్యారు. అందులో బి .నందిని 500కు 408మార్కులు సాధించారు. ఇంటర్ సెకండియర్ విద్యార్థులు 20 మంది పరీక్షలు రాయిగా 17 మంది ఉత్తీర్ణత సాధించారు. హెచ్.సౌమ్య 856 సాధించారు. ప్రభుత్వ కస్తూరిబా విద్యార్థులు కూడా ప్రథమ స్థానాలలో ఫలితాలను సాధించడం గర్వంగా ఉన్నదని, ఆ కళాశాల ఎస్ ఓ. సౌభాగ్య లక్ష్మి పేర్కొన్నారు.

కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర అనంతపురం క్రైం: ఇంటర్ ఫలితాలలో కేజీబీవీ బుక్కరాయ సముద్రం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 40 మంది విద్యార్థులు హాజరు కాగా 35 విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారనీ ప్రిన్సిపాల్ నాగవేణి తెలిపారు. 88 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. ఎక్కువ మార్కులు సాధించిన వారిలో సాయిగీత 482 మార్కులు సాధించి ప్రథమ ప్రథమస్థానంలో నిలిచిందిరుచిత 477 మార్కులు తో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఉత్తీర్ణులైన 35 మంది విద్యార్థినులలో 23 మంది గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించారనీ వివరించారు. ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు 36 మంది విద్యార్థినిలు హాజరు కాగా 33 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణతా శాతం 92%, వీరిలో గీత 952 మార్కులతో మొదటి స్థానంలో, నాగమణి 946 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరంలో ఉత్తీర్ణులైన 33 మంది విద్యార్థులలో 22 మంది ఏ గ్రేడ్ సాధించారని తెలిపారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన కూడేరు కేజీబీవీ విద్యార్థినిలు..

విశాలాంధ్ర, కూడేరు : మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్ సెకండియర్ నూరు శాతం విద్యార్థినిలు పాస్ కావడం చాలా సంతోషమని ప్రిన్సిపాల్ ఉమాదేవి టీచర్లకు విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఇంటర్మీడియట్‌లో నూరు శాతం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే, మొదటి సంవత్సరం నందు బైపీసీ గ్రూపులో కే.బిందుశ్రీ 440 మార్కులకు గాను 419, కే.కీర్తన 416,ఎం ఇందు 412,బి శ్వేత 412, ఏ లావణ్య 412మార్కులు సాధించినట్లు ఆమె విలేకరులకు తెలిపారు.అలాగే ద్వితీయ సంవత్సరంలో ఎం శిరీష 1000 మార్కులకు గాను 950, బి.లావణ్య 942,డి నజూమా 935 మార్కులు సాధించింది పట్టుదలతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు టీచర్లకు అభినందనలు తెలిపారు.

వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేసే వరకు పోరాటం..

సీపీఐ నాయకుడు కె.రహీం

విశాలాంధ్ర, పామిడి.. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును రద్దు చేసే వరకు పోరాటం ఆపేది లేదని మాజీ ఎంపీటీసీ బికె రహీం, కార్యదర్శి జాకీర్ అన్నారు. శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు కే.రహీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ముస్లిం పెద్దలు, మసీదుల ముత్తువలిలు, వర్ఫ్ బోర్డ్ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ బికె రహీం, కార్యదర్శి జాకీర్ మాట్లాడుతూ 8,72,000 ఎకరాల భూమి వర్ఫ్ బోర్డ్ అనుభవంలో ఉందని.. దీనివల్ల భారత ప్రభుత్వానికి ప్రతి ఏటా 2,000 కోట్లు ఆదాయం ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుండి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హెూం మంత్రి అమదీషా ముస్లింలను అణిచివేయాలన్న కుట్రతో తలాక్ తలాక్ అనే ముస్లిం మసీద్ చట్టాన్ని రద్దు పరచి హిందూ చట్ట ప్రకారం కోర్టులో విడాకులు తీసుకోవాలని 2024లో జీవో తీసుకొని రావడం ముస్లింలపై కక్ష సాధింపు చర్యగా అభివర్ణించారు. ఇప్పుడు వక్ఫ్ బోర్డు భూములన్ని స్వాధీనం చేసుకొన్నారని, వీటన్నిటిని కార్పొరేషన్ శక్తులు ఆధాని, అంబానీ లాంటివారికి అప్పగించాలనే ముఖ్య ఉద్దేశంతో వర్ఫ్ బోర్డ్ కమిటీలో హిందువులు సభ్యులుగా ఉండాలనే చట్టాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. ముస్లింలను అణచివేసి వెళ్లగొట్టడానికి పదే పదే లేనిపోని చట్టాలను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టాలను రద్దు చేసే వరకు దశలవాదిగా పామిడి మండలంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేస్తూ ఉంటామని ఘాటుగా హెచ్చరించారు. కార్యక్రమంలో కోట జామియా మసీదు ముత్తువళి బికే రహీం, కార్యదర్శి జాకీర్ కె.రహీం, మదీనా మసీద్, ముత్తువళి, దాదాభిర్, ఇమాంలు, సాదిక్, ఇమాంసాహెబ్ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

సీపీఐ నేత తలారి తిప్పేస్వామి మృతికి నివాళి

నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు

విశాలాంధ్ర కళ్యాణదుర్గం టౌన్ : స్వాతంత్ర సమర యోధులు, ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు బంగిఎర్రి స్వామి బావమరిది, కమ్యూనిస్టు, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు తలారి తిప్పేస్వామి (96) శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. శనివారం ఆయన మృతికి పార్టీలకు అతీతంగా ప్రముఖులు సంతాపం తెలియ జేశారు. ఆయన విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు భావాల వైపు ఆకర్షితులై బంగి ఎర్రిస్వామి స్వామితో పాటు కమ్యూనిస్టు పార్టీలో పనిచేశారు. పట్టణంలో పార్టీ నిర్మాణానికి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారు. వారు కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు ఐదు కల్లు సదాశివన్, నీలం రాజశేఖర్‌రెడ్డి, తరిమెల నాగిరెడ్డి, వీకే ఆదినారాయణరెడ్డి, తదితర నాయకుల తో సాన్నిహిత్యం కలిగి ఉన్నారు. స్వాతంత్రోద్యమ కాలంలో బంగి ఎర్రిస్వామికి చేదోడువాదోడుగా ఉన్నారు. కళ్యాణదుర్గం తాలూకాలో పార్టీ నడిపిన అనేక పోరాటాల్లో పాలుపంచు కున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడుగా ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా కమ్యూ నిస్టు భావాలను విడనాడలేదు ఎంతోమంది విద్యార్థులను ఆటల పోటీలకు సన్నద్ధం చేసి వారి అభ్యున్నతికి, విశేష కృషి చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తిరుపాల్ మహాదేవ, కుటుంబ సభ్యులు కుమారులు, సుధాకర్, ప్రదీప్, కూతుర్లు లక్ష్మీ దేవమ్మ, భారతి, అల్లుడు మాచన్న, మండలపల్లి సాకమ్మ, గౌతం, మధు, గౌతమ్ రాధిక, మనమరాలు సారిక, రవి, రఘు, మారుతి. కాంగ్రెస్ నాయకులు జియావుద్దీన్ పాల్గొన్నారు.

రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర, యాడికి : ఈనెల 15,,16,17 వ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నం లో జరిగే రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని శనివారం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ , రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని జూటూరు మహమ్మద్ రఫీ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మహమ్మద్ రఫీ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా వెంకటరాముడు యాదవ్ జూటూరు మహమ్మద్ రఫీ, ఓబిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 15, 16, 17 వ తేదీన రైతు సంఘం మహాసభలలో ముఖ్యంగా రైతాంగ సమస్యలపై హార్టికల్చర్, పండ్ల తోటలు రైతు పెట్టుబడి సాయంపై రైతులు పండించిన పంటలకు గిట్టుబాట ధర కల్పించాలని, రైతులు వేసిన ప్రతి పంటకు బోనస్ ను ఇస్తూ అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు, (పండ్ల తోటలకు) ఒక ఎకరానికి లక్ష రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని, డిమాండ్ చేశారు. అదేవిధంగా యాడికి కాలువ ద్వారా 18 వేల ఎకరాలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. నిరుపేద బడుగు బలహీన వర్గాల కోసం, అనేక ఉద్యమాలు చేసి నిత్యం ప్రజా పక్షాన నిలబడి న పోరాట యోధుడు కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి పేరును యాడికి కాలువకు వీకే ఆదినారాయణ రెడ్డి పేరు పెట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈనెల 15 16 17 తేదీ న నాగపట్నంలో జరిగే రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటయ్య, సూర్యనారాయణ, గరిడీ శివన్న రామయ్య, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి బండారు రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం: రైతాంగ పోరాటంలో అగ్రభాగాన నిలిచి పోరాడి సాధించుకున్న ఘనత అఖిల భారత రైతు సంఘానికే ప్రథమ స్థానం ఉందని ఏపి కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.కాటమయ్య పేర్కొన్నారు. శనివారం అఖిల భారత రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాటమయ్య రైతు జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ అఖిల భారత రైతు సంఘం 1936 ఏప్రిల్ 11 ఏర్పడిన రోజు నుండి నేటి వరకు రైతు పక్షాన పోరాటం చేయడంలో అగ్రభాగాన వుందని రైతుల తరపున అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో ఉద్యమాలు చేసి రైతులకు పంట భీమా, రైతు రుణమాఫీ, భూమి లేని పేదలకు మిగులు భూములు పంచడం జరిగిందన్నారు.అదేవిధంగా తెలంగాణలో రైతు సాయుధ పోరాటాలు చేసి రైతులకు అండగా నిలిచామన్నారు. జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు ఎన్.జి.రంగాచే స్థాపించబడ్డ రైతు సంఘం రైతాంగానికి ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడి పరిష్కరించిందని అనంతపురం కరవు జిల్లాలో రైతులకు అనేక సమస్యలు తరుచూ వస్తుంటాయని ఎప్పటికప్పుడు సమీక్షించుకొని పరిష్కార దిశగా పోరాటాలు జరుగుతున్నాయని ఈ మధ్య కాలంలో అనంత మార్కెట్ యార్డ్ లో చీనీ రైతుల నుండి దళారులు పెద్ద ఎత్తున జరుగుతున్న మోసాన్ని పసిగట్టి రైతులకు న్యాయం చేయాడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి టి.నారాయణస్వామి, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, నియోజవర్గ డిఎల్ పిఎస్ నాయకులు బండారు రామాంజనేయులు, బుక్కరాయసముద్రం మండల రైతు సంఘం అధ్యక్షులు భాస్కర్, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, మండల జాయింట్ సెక్రెటరీ భాష, మహిళా సమాఖ్య నాయకురాలు అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో వైభవంగా కల్యాణోత్సవం

విశాలాంధ్ర, గుంతకల్: మండలంలోని కసాపురం గ్రామంలో లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలో చైత్ర పూర్ణిమ సందర్భంగా దేవస్థాన అర్చకులు స్వామి అమ్మవార్లకుప్రసన్నాంజనేయ స్వామి విజయోత్సవాన్ని పురస్కరించుకొని విశేషమైన పూజలు నిర్వహించి ఆలయం రాతుల మంటపంలో సత్యనారాయణ స్వామి వ్రతం గుత్తి వడ్డే పోతు రెడ్డి శిరీష దంపతులు చేయించుకోవడం జరిగినది .అనంతరం చెన్నకేశవ స్వామి మాట్లాడుతూ, ప్రతిరోజు నిత్యం ప్రత్యేక పూజలతో పాటు సత్యనారాయణ స్వామి వ్రతం దేవస్థానంలోనే ప్రతి పౌర్ణమి రోజున విశేషముగా నిర్వహించబడును కావున భక్తులు ప్రజలు మీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొనేదానికి అవకాశం దేవస్థానం కమిటీ కలిగించారు కావున అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాముఆలయంలో పెళ్లిళ్లు తక్కువ ఖర్చుతో 500 మంది వరకు చేసుకునే వసతి కలదు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో కళ్యాణం చేసుకున్న దంపతులకు స్వామి అమ్మవార్ల ఆశీర్వాదం ఉంటుందని అన్నారు

అలాగే పెళ్లిళ్లు కాని వారు సంతానం లేని వారు ఆరోగ్యం ఆర్థిక లావాదేవీల సమస్యలు విద్యా ఉద్యోగం ఉపాధి కొరకు అనారోగ్య సమస్యలు ఉన్న శ్రీ లక్ష్మీనారాయణ స్వామి శాంతి కళ్యాణం మరియుధనవంత్రి హెూమం విశ్వక్సేన గణపతి హెూమం కాశి నర్మదా శివలింగానికి అభిషేకాలు ఆంజనేయ స్వామి గరుడ హెూమం బల్లి సర్ప నక్షత్ర దోష నివారణకు పూజలు హెూమాలు గోమాతకు ఒక ప్రత్యేక పూజలు చేయబడును పరశురాముడుమాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నారాయణస్వామి కాశీ విశ్వనాథ సాలాక్షి మాత అన్నపూర్ణేశ్వరి అమ్మ కృపాకటాక్షాలతో అన్న ప్రసాద వితరణ ఈరోజుకు 800 రోజులు అయినదని తెలపడానికి ఆనందిస్తూ దైవ దర్శనం భక్తులకు అన్న ప్రసాదం అందిస్తున్నామని లాభం ఆశించి చేస్తే వ్యాపారం అంటారు ఏమీ ఆశించకుండా చేసే దాన్ని సాయం అంటారు

జ్ఞానాన్ని ప్రశాంతతను ఆధ్యాత్మికతను దైవ అనుగ్రహాన్ని అన్న ప్రసాదాన్ని భక్తులకు అందిస్తే అదే నిజమైన దైవ పుణ్య సేవగా భావిస్తున్నామని ఆ దేవుని సంకల్పం ఇది మా కుటుంబానికి ఆ దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నామని అన్నారు. నిరంతరం స్వామివారి అమ్మవారి పాద సేవలోనే ఉంటామని ప్రజలందరూ సుఖ. సంతోషాలతో అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలనే ,శాశ్వపుణ్యకారానికి శ్రీకారం చుట్టామని అన్నారు ఈ ఆలయం సమాజం కోసమే వెలసినదని అందుకే ఇది అందరి దేవస్థానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, కౌసల్య, ఆదినారాయణ పాల్గొన్నారు.

దంపతుల ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర, అనంతపురం క్రైం: మండలంలోని శిల్పారామం వద్ద శనివారం గుర్తుతెలియని దంపతులు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు గుర్తించి 108 వాహనంలో దంపతులను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దర్యాప్తులో హిందూపురం పట్టణానికి చెందిన శివానంద ,శాంతమ్మ దంపతులుగా పోలీసులు నిర్ధారించారు. ఇరువురు అపస్మారక స్థితిలోకి వెళ్ళగా భర్త శివానంద మృతి చెందినట్లు అనంతపురం 3 టౌన్ పోలీసులు తెలిపారు. భార్య శాంతమ్మ ఇంకా స్పృహలోకి రాలేదని చెబుతున్నారు.

అనంతలో దొంగల ముఠా హల్చల్

విశాలాంధ్ర అనంతపురం క్రైం: మండలంలోని ఆలమూరు లోని ఓ ఇంటిలో దొంగల ముఠా చోరీ విఫల యత్నం చేసింది. తలుపులు పగలగొట్టబోయిన ముఠాను పసిగట్టిన ఇంటి యజమాని పసిగట్టాడు. యజమాని కదలికలను గుర్తించి కారులో పరారయ్యేందుకు ముఠా ప్రయత్నం చేసింది. తప్పించుకోవాలని తగరకుంటవైపు వెళ్లేందుకు ప్రయత్నించిన ముఠా ను గమనించిన ఇంటి యజమాని తగరకుంట వాసులకు సమాచారం ఇచ్చారు.దీంతో తగరకుంటలో రోడ్డుకు అడ్డంగా ట్రాక్టర్ పెట్టి ముఠా సభ్యుల ను కట్టడి చేశారు.రహదారికి అడ్డంగా ట్రాక్టర్ ఉండటంతో పసిగట్టిన ముఠా కారును రోడ్డుపై వదిలి పరారయ్యేందుకు ప్రయత్నించింది .ఈ క్రమంలో ముగ్గురు సభ్యులను స్థానికులు అదుపులోకి తీసుకుని అనంతపురం రూరల్ పోలీసులకు అప్పగించినట్లు సమాచారం.

ఇది ఇలా ఉండగా బెంగళూరు ప్రాంతానికి చెందిన కొంతమంది యువకులు యూట్యూబ్ ఛానల్ లో చోరీలు ఎలా చేస్తారన్నది చూసి అనంతలో ఈ తరహాలో నే చోరీ చేయాలని ప్రయత్నించి పట్టుబడినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ముఠా సభ్యుల నుంచి స్వాధీనం చేసుకున్న కారులో పదునైన ఇనుప రాడ్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

అశేష జన వాహి నడుమ హనుమాన్ ర్యాలీ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని గాంధీ కట్ట వద్ద ఉన్న జై శ్రీరామ భక్త మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారము హనుమాన్ జయంతి ర్యాలీ నిర్వహించారు. మొదటగా పట్టణంలోని యల్లనూరు రోడ్డు చౌడమ్మ గుడి వద్ద నుండి సిబి రోడ్డు మీదుగా అశోక్ పిల్లర్ వరకు వెళ్లి అక్కడ నుండి హనుమంతుడు, శ్రీరాముడు ప్రతిమలతో పెద్ద బజార్ మీదుగా బైకు ర్యాలీగా గాంధీ కట్ట వరకు అశేష జనవాహి నడుమ హనుమాన్ జయంతి బైక్ ర్యాలీ చేశారు. అనంతరం గాంధీ కట్ట వద్ద సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సభకు విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ హిందూదేశంలో పుట్టి హిందూ అనే ప్రతి వ్యక్తి మన సాంప్రదాయ పద్ధతులను మరవకుండా, పాటిస్తూ ప్రతి హిందు పండగలను హిందువులంతా కలసి కట్టుగా అంగరంగ వైభవంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఇంటర్‌లో 75 శాతం ఉత్తీర్ణత శాతం నమోదు

విశాలాంధ్ర, కొత్తచెరువు : జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదలయ్యాని డిఐఈవో రఘునాథరెడ్డి, తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రథమ సంవత్సరం జనరల్ 11545 మంది విద్యార్థులు సాధించారు. ఒకేషనల్‌లో 1538 మంది మొత్తం 13083 మంది ఉత్తీర్ణత సాధించారని వెల్లడించారు. జనరల్‌లో 58 శాతం. ఒకేషనల్ 53% శాతం, ద్వితీయ సంవత్సరం జనరల్ 9711 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్‌లో 1190 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం జనరల్ 75 శాతం. ఒకేషనల్ 72 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు ఇంప్రూవ్మెంట్ రాయాలనుకున్న విద్యార్థులు ఈనెల 15వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఆయా కళాశాల నందు పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు. అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష మే నెల 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. రీకౌంటింగ్ చేయించాలనుకున్న విద్యార్థులు ఈనెల 13వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఆన్లైన్లో ఒక్కొక్క పేపర్‌కు రూ.200లు చెల్లించాలన్నారు. రీ వెరిఫికేషన్ కోసం రూ.1300 లు చెల్లించాలన్నారు

శ్రీ వాసవి కళాశాల విద్యార్థుల విజయ దుందుభి

విశాలాంధ్ర, ధర్మవరం : పట్టణంలోని ఇంటర్ పరీక్ష ఫలితా లలో శ్రీ వాసవి కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. డైరెక్టర్లు ఈశ్వరయ్య, భాస్కర్‌రెడ్డి, శివశంకర్ మాట్లాడుతూ సీనియర్ ఎంపీసీ గ్రూపులో ఓ. వర్షిత 987, ఎస్. సానియా 986, ఎన్. కీర్తన 986, జే. అఖిల 985, సి.సుప్రియ 985, ఎస్ సిరి 985. మరి కొంతమంది విద్యార్థులు 980 నుండి 984 వరకు మార్కులు సాధించడం జరిగిందన్నారు. సీనియర్ బైపీసీలో ఎస్. శాంతియా 987, ఏ.దివ్య 984, జి. కీర్తి 983, జూనియర్ ఎంపీసీలో ఎస్. దీక్షిత 465, వి. వర్షా 465, బి.కీర్తి, ఏ.జానకి యు.హిరణ్ మై, టి.నాగసవ్య, బి. సాయి ప్రవలిక, డి.సమీరా వీరందరూ 464 మార్కులు సాధించడం జరిగిందన్నారు. జూనియర్ బైపీసీలో పి.దీపిక 433, ఏం.అక్షయ 431, టీ.కీర్తన 431, ఈ. లేఖ్య వర్ధిని, జి.కల్పనలు 427 మార్కులు వచ్చాయన్నారు. జూనియర్ ఎన్ఇసిలో ఎస్. ఫర్హానా 485, జూనియర్ సీఈసీలో కే. రుచితభాయి 487, జె.మౌనిక 484, వి.సుమలత 483, జి. భువన 480, బి.రూపా 474, ఏ.నవ్య కళా 471, సి.నందిత 465, జి.రాఖీ బా సుల్తానా 460 మార్కులు సంపాదించడం జరిగింది అన్నారు. మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం 87, ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 92గా ఉందన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు అధ్యాపక బృందానికి యాజమాన్యం శుభాకాంక్షలు తెలియజేశారు.

సీతారామయ్య కాలేజీ ప్రతిభ

విశాలాంధ్ర, ధర్మవరం : పట్టణంలోని సాయి నగర్లో గల సీతారామయ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. కరెస్పాండెంట్ సీతారామయ్య మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థిలు ఎంపీసీలో పి.గాయత్రి -974, జే.గీత-969, పి.కీర్తన -968, సీఈసీలో యు.మాధవి 973, బి.శృతి తనయ 959, ప్రథమ సంవత్సరం విద్యార్థులలో ఎంపీసీలో బ్లి.హేమలత 446, ఎన్.అఫ్రీన్ తాజ్ 442, బైపీసీలో గుణ శ్రీ 421, బి. పరిమళ 420, సీఈసీలో ఎస్.సుహిత 480, డి. వైష్ణవి 471 మార్కులు కైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు.

సాయి కృపకాలేజీ విజయదుందుభి

విశాలాంధ్ర, ధర్మవరం : పట్టణంలోని శ్రీ సాయి కృప జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్షా ఫలితాలలో సత్తా చాటింది. ఆదివారం కరెస్పాండెంట్ కృష్ణ తేజ తెలిపారు. మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 987/1000 మార్కులతో ఇద్దరు విద్యార్థులు టౌన్ ఫస్ట్ సాధించిన ఏకైక విద్యాసంస్థ అని తెలిపారు. అందులో ఎన్.వేమంత్ 987, ఎస్ నితిన్ సాయి కుమార్ రెడ్డి 987 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించడం జరిగిందన్నారు. ఎం.హేమంత్ 983, బి. వినోద్ 982, ఎస్. అయేషా 978, బి. శ్వేత 978, పి. మంజునాథ్ 976, ఏ. సర్పరాజు 972, ఎస్.తస్లీమ్ 971, బి.యశ్వంత్ 960, ఎస్.ఫయాజ్ 960, ఎస్.మహమ్మద్ షరీఫ్ 955. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో సీఈసీ విభాగంలో జి. రవి 957, జి.వెన్నెల 953, బైపీసీ విభాగంలో వై. యమునా 906, అదేవిధంగా ప్రథమ సంవత్సరములో ఎంపీసీ విభాగంలో వై. బాలాజీ 463, బి.పార్థసారథి 462, బి. భరత్ కిషోర్ 462, ఎస్.వినయ్ 460, టీ.సౌజన్య కుమార్ 459, వై.అర్పితా 459, వై.ఆదిత్య 459, బి.శిరీష 457, ఎస్.గౌతమి 455, డి.తేజ స్వరూప్ 454, బి.రవితేజ 450, అదేవిధంగా ప్రథమ సంవత్సరంలో సీఈసీ విభాగంలో ఏ. నేహా 452, బి.నందిని 443, సి.హర్షన్ కుమార్ 414, వచ్చాయి. ఇంతటి విజయానికి కారకులైన అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు, కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కేజీబీవీలో ఉత్తమ ప్రతిభ

విశాలాంధ్ర-అగళి : స్థానిక కేజీబీవీ లో ప్రథమ, ద్వితీయ ఇంటర్‌లో శనివారం వెలువడిన ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనపరచినట్లు ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ తెలిపారు. ఫస్ట్ ఇయర్, 34 నాలుగు మంది విద్యార్థులకు గాను 31 మంది ఉత్తీర్ణత సాధించి 88 శాతం వచ్చాయి.

శిల్ప : 475/ 500, కల్పనా శ్రీ : 469/ 500
కవిత : 450/500, సెకండ్ ఇయర్,లో
24.మంది విద్యార్థులకు 21 మంది ఉత్తీర్ణత సాధించి 88 శాతం సాధించినట్లు ఇందులో ఎం.కావ్య. : 925/1000, సి.వర్షా : 909/1000
హేమ శ్రీ : 801/1000 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ తెలిపారు.

ప్రభంజనం...

విశాలాంధ్ర-అమడగూరు : స్థానిక పభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. 49మందికీ గాను 47 మంది పాస్ అయ్యారు. మొదటి సంవత్సరం ఫలితాలలో 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. 85 మంది గాను 64 మంది పాస్ అయ్యారు. తుమ్మల గ్రామానికి చెందిన నూర్ మహమ్మద్ యం.పి.సి. గ్రూప్ లో 940/1000 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానం సాధించాడు.అదే గ్రామానికి చెందిన సమీర్ బై.పి.సి. గ్రూప్ నందు 937/1000 ,ద్వితీయ స్థానం,టి. కుంట్ల పల్లి కి చెందిన సబిహా బై.పి.సి గ్రూప్‌లో 906/1000. మార్కులు సాధించి తృతీయ స్థానం సాధించింది. ఆమడగూరు అగ్రగామిగా నిలిచింది. సమిష్టి సహకారంతో ఉత్తమ ఫలితాలు సాధించామని ప్రిన్సిపాల్ ప్రభకార్ తెలిపారు.

గుప్తా కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - అగళి : ప్రథమ, ద్వితీయ ఇంటర్ లో గుప్తా కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రథమ సంవత్సరం ఇంటర్ లో 52 శాతం రాగ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రఘురాం తెలిపారు.ఫస్ట్ ఇంటర్ లో ఉషా 500 మార్కులకుగాను 427 సాధించి సునీత 500 మార్కులకుగాను 400 మార్కులు సాధించింది బిందుసాయి 500 మార్కులకుగాను 349 మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరం ఇంటర్‌లో జగన్నాథ్ 1000 మార్కులకు గాను 827 మార్కులు శిరీష 1000 మార్కులకు గాను 811 మార్కులు నందిని 1000 మార్కులగాను 734 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రఘురామ్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను కళాశాల అధ్యక్షులు గోవిందప్ప,కరెస్పాండంట్ హనుమంతరాయప్ప,కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఉపాధ్యక్షులు దేవరాజు,కృష్ణప్ప, కల్లప్ప, రవికుమార్, వెంకటేష్ కుమార్ అభినందించారు.

సత్తాచాటిన కస్తూర్బా విద్యార్థినులు

విశాలాంధ్ర-రొళ్ల: అవినకుంట కస్తూరిబా గాంధీ కళాశాలలో శనివారం వెలువడిన ప్రథమ, ద్వితీయ ఇంటర్ పరీక్ష ఫలితాల్లో విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. 27 మంది విద్యార్థినీయులకు గాను 27 మంది విద్యార్థినులు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా సీనియర్ ఇంటర్‌లో 22మంది విద్యార్థినీయులకు గాను 22మంది విద్యార్థినులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మున్వర్ జాన్ తెలిపారు.జూనియర్ ఇంటర్‌లొ ఎన్.హేమ లత 416 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా ఎమ్.చందు 413 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో ఎన్.మహాలక్ష్మి 410 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. సీనియర్ ఇంటర్‌లొ హెచ్.స్వప్న 944 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా అర్.రక్షిత 943 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో సి.శశికళ 940 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ మున్వర్ జాన్ తెలిపారు..

పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా ఆర్‌సిపి ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-నల్లమాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతూ గ్యాస్, నిత్యవసర వస్తువులు, పెట్రోలు, డీజిల్ ఇతర నిత్యావసర వస్తువులపై ధరలు పెంచడంతో ఏమీ కొనలేని తినలేని పరిస్థితి సామాన్య ప్రజలకు దాపురించిందని శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ మూడు రోడ్ల కూడలిలో ఆర్‌సిపి నాయకులు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెల గంగాధర్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన టైర్లను కాలుస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో పేద ప్రజలకు పన్నులు భారం వేయమని ప్రకటిస్తూనే సామాన్య ప్రజలపై గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. పెంచిన గ్యాస్ తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోది, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు ఇందుకు బాధ్యత వహిస్తూ పేద ప్రజల పైన వేసిన పన్నుల భారాన్ని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ కాలంలో అమెరికా అధ్యక్షుడు ట్రంపు విధిస్తున్న సుంకాల భారాన్ని అన్ని దేశాలు భరించాల్సిన పరిస్థితి నెలకొంటుందని అందులో భాగంగానే భారతదేశం కూడా పన్నుల భారాన్ని మోయాల్సిన దుస్థితి వుంటుందన్నారు. రాబోవు కాలంలో ధరలు చార్జీలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు నిత్యావసర వస్తువులు అధికంగా పెరిగే సూచనలు కనబడుతున్నాయని వీటిని ప్రజలు గుర్తించాలన్నారు. పోరాటానికి ప్రజలందరూ సమాయత్తం కావాలని నాయకులు పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో ఈ పెంచిన ధరలన్నిటికీ నిరసనగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు భవిష్యత్తులో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మగ్గం చంద్ర, వెంకటయ్య, సుధాకర, ముత్యాలు, రాజు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును తక్షణమే రద్దు చేయాలి ..

విశాలాంధ్ర, ధర్మవరం : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనగా పట్టణంలోని ముస్లిం మైనారిటీ సోదరులు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద 30 మంది రిలే నిరాహార దీక్షలను చేపట్టారని అంజుమాన్ మసీదు కమిటీ, జామియా మసీదు కమిటీ, మదీనా మసీదు కమిటీ వారు పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముస్లిం ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆలోచనతో జీవోను పార్లమెంటులో బిల్లు పెట్టి అమోదించిందని మండిపడ్డారు. అనేక సంవత్సరాలుగా మా ఆస్తులను కబరిస్తాన్, మసీదు, ఈద్గాలు, మదర్సాలు, పేద ముస్లింలు, వికలాంగుల అభివృద్ధి కోసం ఉపయోగించుకుంటున్నారని గుర్తు చేశారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ ఆస్తులను వారికి లేకుండా చేయాలన్న ఆలోచనతో ముస్లిం మైనారిటీలకు చెందిన వక్ఫ్ కమిటీలలో అన్యమతస్తులకు ప్రవేశం కల్పించే విధంగా జీవోలని తీసుకొని రావడం నేరమని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను కాపాడుకునే విధంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అధికారంలోకి రాక మునుపు ముస్లిం మైనార్టీల హక్కులను కాపాడుతామని చెప్పి వారి ఓట్లను దండుకొని నేడు మోసం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ముస్లింల హక్కులు కాపాడుతామని హామీ ఇచ్చి, ఈరోజు ఎన్డీఏ కూటమి తీసుకొస్తున్న జీవోలకు పార్లమెంటులో మద్దతు పలికి ముస్లింలకు తీరని అన్యాయం చేశారని తెలిపారు. ఇప్పటికైనా వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన జీవో బిల్లు రద్దు అయ్యేంతవరకు పోరాటాలకు మరింత చేయూత నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలానా మహమ్మద్ తయుబ్, మౌలానా మహమ్మద్ సుహేల్, మౌలానా మూవీ అహ్మద్ సాబ్, జామియా సెక్రెటరీ హైదర్ వలీ, ఫరూక్ షాబ్, ఇస్మాయిల్, లాయర్ అతావుల్లా అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

మోటార్ బైక్‌కు నిప్పు..

విశాలాంధ్ర పెనుకొండ : పెనుకొండలోని రామ మందిరం స్ట్రీట్ నందు నివాసమున్న చంద్రశేఖర్ రెడ్డి మోటార్ బైక్ ను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు బైకు పూర్తిగా కాలిపోయింది, ఈ సంఘటనపై చంద్రశేఖర్ రెడ్డి పోలీసులకు విషయం తెలిపి జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేశారు.

ఎస్‌ఏపీఎస్ కళాశాల ఇంటర్ విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర, గోరంట్ల : పట్టణంలోని ఎస్ఏపిఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో విజయకేతనం సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణ తెలిపారు,ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాలలో టాపర్లుగా బి.నీలిమ 440/413 మార్కులు,బి, శ్వేత 470/433,స్పందన 440/461 మార్కులు సాధించగా మొదటి సంవత్సరం 160 మంది విద్యార్థులకు గాను 84 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 52.5 శాతం,ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో పి.అంకిత 966 మార్కులు,వి.సాయి సుభిక్ష 960 మార్కులు, బి.తేజశ్రీ 915 మార్కులు సాధించగా 142 మంది విద్యార్థులు గాను 104 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 73.2 శాతం కళాశాల నిలిచిందన్నారు, విద్యార్థులకు అభినందలు తెలిపారు.

కేజీబీవీలో 99 శాతం ఉత్తీర్ణత...

విశాలాంధ్ర తనకల్లు మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సెకండ్ ఇయర్ ఎం ఇ సి గ్రూప్ నందు 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్ ఇయర్ బైపిసి గ్రూపు నందు 82%గా ఉత్తీర్ణత సాధించి గతంలో కంటే మెరుగైన ఫలితాలు వచ్చాయని కళాశాల ప్రిన్సిపాల్ అమీదబి సంతోషం వ్యక్తం చేశారు ఇంటర్మీడియట్ బైపిసి ఆన్లైన్ దరఖాస్తుల గడువు ఈనెల 22 వరకు పెంచడం జరిగిందని ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు తనకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ లో 83 మంది విద్యార్థిని విద్యార్థులకు గాను 76 మంది ఉత్తీర్ణత సాధించి 91.5% ప్రథమ సంవత్సరంలో 126 మంది గాను 71 మంది ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు ఉస్మాన్ ఘనీ సిఈ సి లో 940 సుబేర బైపీసీలో 926 మహమ్మద్ జునైద్ ఎంపీసీలో 887 ద్వితీయ సంవత్సరంలో టాపర్స్‌గా నిలిచారన్నారు.

ప్రభుత్వ కళాశాలలో 50.08 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర,కొత్తచెరువు. కొత్త చెరువులోనే శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం జనరల్ గ్రూపులో 166 మంది పరీక్షలు రాయగా ఇందులో 44 మంది ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్ లత తెలిపారు. 28.39 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్ గ్రూపులో 69 మంది పరీక్షలు రాయగా ఇందులో 21 మంది ఉత్తీర్ణులయ్యారు 33.33 శాతం ఉత్తీర్ణత అయ్యారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జనరల్ గ్రూపులలో 115 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో 58 మంది ఉత్తీర్ణులు అయ్యారని 50.08 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఒకేషనల్ గ్రూపులో 38 మంది పరీక్షలు ఇందులో 19 మంది ఉత్తీర్ణులు అయ్యారని 50% ఉత్తీర్ణత సాధించారన్నారు.

జిల్లాలో మొదటి స్థానంలో అమలాపురం ప్రభుత్వ జూ.కళాశాల

విశాలాంధ్ర, ధర్మవరం : అమలాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల 78 శాతం ఉత్తీర్ణతతో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని శనివారం ఇంటర్ విద్యాధికారి రఘునాథరెడ్డి తెలిపారు. ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల 17 శాతంతో చివరి స్థానంలో ఉందన్నారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఆమడుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల 100 శాతం ఫలితాలతో జిల్లాలలో మొదటి స్థానంలో, ధర్మవరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల 44 శాతము జిల్లాలో చివరి స్థానంలో నిలిచిందన్నారు. ఒకేషనల్ కోర్సుల్లో ప్రథమ సంవత్సర ఫలితాల్లో కదిరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల 81 శాతం, జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల 52 శాతంతో జిల్లాలో చివరి స్థానంలో నిలిచిందని తెలిపారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే కొంతశాతం ఉత్తీర్ణత పెరిగిందని తెలిపారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ..

విశాలాంధ్ర ధర్మవరం : ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ఓ ఆర్ ఎస్ కార్నర్ ప్యాకెట్లను యువర్స్ ఫౌండేషన్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సాయి నగర్ వారి ఆధ్వర్యంలో శనివారం డిపో మేనేజర్ సత్యనారాయణ, డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సల్మాన్ చేతుల మీదుగా అందజేశారు. డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సాల్మాన్ యువర్స్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి గరే రమేష్ బాబు చార్టెడ్ ప్రెసిడెంట్ పోలా ప్రభాకర్, కౌన్సిలర్ కేత లోకేష్, సత్రశాల మల్లికార్జున పాల్గొన్నారు.

మంచి ఎంపిక అద్భుత భవితకు పునాది

విశాలాంధ్ర, ధర్మవరం : 10వ తరగతి పూర్తి చేసిన తర్వాత విద్యార్థులు చేసుకునే ఎంపిక వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు నిర్మిస్తుందని బీఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రాంప్రసాద్ తెలిపారు. శనివారం రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఉచిత పాలిసెట్ శిక్షణా తరగతులలో భాగంగా ఉచిత మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ హర్ష వర్ధన్ మాట్లాడుతూ కళాశాల స్థాపించి 20 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని , ప్రస్తుతం ఈ ఉచిత శిక్షణ కార్యక్రమానికి 170 మందికి పైగా విద్యార్థులు ఉపయోగించుకుంటున్నారు అని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ కామర్స్ లెక్చరర్ కృష్ణయ్య కళాశాల ఇన్చార్జి రమేష్,బియస్సార్ స్కూల్ ఫిజిక్స్ టీచర్ నాగరాజు, కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ నాగరాజు, శిరీష విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న ఉద్దేశంతోనే గరుడ సేవలు

విశాలాంధ్ర ధర్మవరం : రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ పౌర్ణమి గరుడ సేవలను నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో వెంకటేశులు, అడ్హక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ తెలిపారు. శనివారం పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో సాయంత్రం పౌర్ణమి గరుడ సేవను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఆడ హక్కు చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని సేవాకర్తలుగా కీర్తిశేషులు సరిసేపల్లి సత్యనారా యణ, భార్య లక్ష్మి, కుటుంబ సభ్యులు భావన, కార్తీక్, విహాన్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. తొలుత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో ఆశీస్సులు చేశారు. అర్చకులు కోనేరా చార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్లు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారికి వివిధ పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి చైర్మన్, సేవాకర్తలు కలిసి పల్లకిని లాగారు. అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్లపుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు అందరిని ఆకట్టుకున్నాయి.

'బ్లూమూన్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర కదిరి టౌన్ : ఇంటర్మీడియట్ ఫలితాలలో కదిరి బ్లూ మూన్ ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. స్టేట్ ర్యాంకులు సాధించి విద్యార్థులు సత్తా చాటారు. బైపీసీ, సిఈసి ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో తేజ వర్ధన్, పి. సబహత్ ఎం. నికిత భాయి స్టేట్ ర్యాంకులు సాధించారు. ఎంపీసీ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో కదిరి టౌన్ మొదటి స్థానంలో మరోసారి బ్లూ మూన్ విద్యార్థులు నిలిచారు. వారిలో ఎన్. భువనేష్, ఆర్,మైథిలి. ఎన్ .తేజస్విని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టౌన్ మొదటి స్థానాల్లో నిలిచారు. ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో సభాహత్ 1000 మార్కులకు గాను 985, బుస ఫిర్దోస్ 952, ఎస్ కె అఫ్రా,931, రెడ్డి మన్విత 923 టి.నందిని 916 మార్కులు సాధించారు ఎంపీసీ విభాగంలో ఆర్ మైథిలి 1000 మార్కులకు గాను 963, ఎన్ తేజస్విని 960, ఎం సాయి చరిత 956, సిహబ 951, మేఘన 938, సారియా సాదిక్ 928 ఎం సంధాని 927, ఎన్ సానియా 924, సిఈసి విభాగంలో ఎం నికితభాయి 1000 మార్కులకు గాను 964, పిఎస్ నాజియా 947, ఎస్.శ్రీలత 939 ఎస్థాని 934, మందాకిని 924 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సర బైపిసి విభాగంలో ఎస్ అఖిల 440 మార్కులకు గాను 411,అప్స మహిన్ 403 సారా సృజన్ భాయ్ 396, రియా పరహిన్ 394 ఎంపీసీ విభాగంలో భువనేష్ 470 మార్కులకు గాను 461, సాయి లహరి 452, కే మోక్ష 449, రెడ్డి షాకీర్ 444 మార్కులు సాధించారు. సిఈసి విభాగంలో 500 మార్కులకు గాను తేజ వర్ధన్ 475,అజీజ 431, నిక్షయ్ 408 మార్కులు సాధించి సత్తా చాటారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల అన్ని గ్రూపులలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించారు. బ్లూ మూన్ విద్యాసంస్థల అధినేత ఎం శివశంకర్ హర్షం వ్యక్తం చేశారు.

బాల యేసు విద్యార్థుల విజయ కేతనం

విశాలాంధ్ర-హిందూపురం : ఆంధ్ర ప్రదేశ్‌లో ఇంటర్మిడియట్ విద్యా బోర్డు శనివారం ప్రకటించిన ఇంటర్ మొదటి మరియు రెండవ సంవత్సర ఫలితాల్లో స్థానిక బాల యేసు జూనియర్ కళాశాల, హిందూ పురం విద్యార్థుల విజయ దుందుభి మోగించారు. విజేతగా నిలిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ యం.సౌరిరెడ్డి, చైర్మన్ యం.బలరామి రెడ్డి, కరస్పాండెంట్ యం.బాల ప్రతాప రెడ్డి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. ఇంటర్‌లో సీనియర్ విద్యార్థుల ఫలితాలు ఈ విధంగా వున్నాయి. సీనియర్ ఎంపిసిలో బి.షీమా సాదియా 988/1000, యన్. ప్రహర్ష 983/1000 సాధించారు. సీనియర్ బైపిసిలో శ్రీ లాస్య 946/1000, జ్యోతి డో రిస్ 930/1000లతో విజయం సాధించారు.

సీనియర్ ఇంటర్‌లో డి.డింపుల్ 937/1000 సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్.హేమ 462/470, ఎం.శ్రావణి 459/470, యశస్విని 457/470, జూనియర్ బైపీసీలో జి. అమూల్య 419/440, సాయి చందన 414/470, జూనియర్ ఎంఇసిలో సి.గ్రంథ హారిక 471/500 సాధించిన విద్యార్థులకు విద్యార్థులను అభినందించారు.

వైభవంగా చెన్నకేశవ స్వామి రథోత్సవం

విశాలాంధ్ర, తాడిమర్రి .. మండల కేంద్రంలో శనివారం శ్రీ లక్ష్మీ తారమ చెన్నకేశవ స్వామి రథోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు ప్రధాన అర్చకులు జయ రామయ్య, సంతోష్ శర్మ ప్రత్యేక పూజలు అభిషేకాలు హెరామాలు నిర్వహించారు. ఆర్యవైశ్యులు కూటమి నాయకులు మడుగుతేరును లాగారు. రథోత్సవ వేడుకలకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరై స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డిసిఎంఎస్ మాజీ చైర్మన్ తాడిమరి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాతిదూలం వాగుడు పోటీలను ప్రారంభించారు. ప్రథమ స్థానంలో నిలిచిన కోడె గిత్తలకు డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి కుమారులు మనోజ్ కుమార్‌రెడ్డి, చెన్నారెడ్డిల చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు. చెక్కభజన, గురవయ్యల విన్యాసాలు ఆకట్టుకున్నాయి

ఇంటర్‌లో వందశాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర గుడిబండ .. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,ఎంజెపి కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించి విజయఢంకా మోగించారు. ఈ సందర్భంగా ఎంజెపి కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ విద్యార్థులను అభినందించారు

ఉచిత న్యాయ సేవ సదస్సు

విశాలాంధ్ర రామగిరి : ఎంసీ పల్లి గ్రామంలో సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై.. చట్టపరిధిలో మహిళల హక్కుల గురించి మహిళ శక్తి సమైక్య, ఉప అధ్యక్షురాలు కాంతమ్మ , ప్రధాన కార్యనిర్వాహణ అధికారి బి కాంచన ఆధ్వర్యంలో శనివారం అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. తాగుడు, గృహ హింస, మహిళల అనారోగ్యాల పట్ల మహిళలకు అవగాహన కల్పించారు.మహిళల సమస్యల పరిష్కారం కోసం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు.

మే 12 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

విశాలాంధ్ర - అగళి : మే 12నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని ఇంటర్ బోర్డు ప్రకటించిందని గుప్తా కళాశాల ప్రిన్సిపాల్ రఘురాం తెలిపారు. ఉదయం ఫస్ట్ ఇంటర్ 9నుంచి 12గంటలకు, మధ్యాహ్నం సెకండ్ ఇంటర్ 02.30 నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ఎగ్జామ్స్ నిర్వహిస్తారు. ఫెయిల్ అయిన విద్యార్థులు... ఏప్రిల్ 15వ తేదీ నుంచి 22వ తేదీ వరకు గడువు ఉందన్నారు.

గురుకులంలో స్కౌట్స్ యూనిట్లు ప్రారంభం

విశాలాంధ్ర-రోళ్ల:-మండంలోని దొమ్మరహట్టి గ్రామ సమీపంలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో భారత్ స్కౌట్స్ యూనిట్లు ప్రారంభించినట్లు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు.ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ తో బాలురకు ఒక ఉపాధ్యాయుడు (స్కౌట్ మాస్టర్ గా) బాలికలకి ఒక ఉపాధ్యాయురాలు (గైడ్ మాస్టర్) జనవరి నెలలో హిందూపూర్‌లో శిక్షణ ఇచ్చారని తెలిపారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రమేష్ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ సుమ రంగనాథ్ పంపిణీ పిల్లలందరికీ స్కౌట్ యూనిఫాం చేశారు.

పూర్వపు విద్యార్థులు అపూర్వ కలయిక

విశాలాంధ్ర, పెనుకొండ : పెనుకోండ ప్రభుత్వ బాలికల పాఠశాలలో శనివారం 91-92 సంవత్సరంలో 10 వ తరగతి చదివిన విద్యార్థులు ఒక్కటయ్యారు, తమ గురువులను వేదిక మీద కుర్చోబెట్టి సన్మానించారు. గురువులు చెప్పిన పాఠాలు, స్నేహితుల మధ్య జరిగిన చిలిపి చేష్టలను నెమర వేసుకుని ఎంతో మురిసిపోయారు. త్వరలో ఓ ట్రస్టు ప్రారంభించి పేద విద్యార్థులకు, ఉపాధ్యాయుల వైద్య ఖర్చులకు చేయూత అందించాలని నిర్ణయించారు. పూర్వ విద్యార్థులు మంజుల, జహీర్, ప్రకాష్, జయా, శిరాజ్,మునీర్ తెలిపారు.

క్యాన్సర్ వ్యాధిగ్రస్తురాలికి ఆర్థికసాయం

విశాలాంధ్ర, గోరంట్ల .. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పట్టణంలోని శివాలయం కాలనీలో గల చేనేత కార్మికుడు కురాకుల ఆదినారాయణ భార్య కురాకుల ఆదిలక్ష్మి (43)కి టీడీపీ నాయకులు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో కాలనీలోని నేత కార్మికులు కలసి రూ. 27 వేలు అందించారు.

టింబర్ డిపోలో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర, కొత్తచెరువు : స్థానిక ఉర్దూ పాఠశాల సమీపంలో ఉండే టింబర్ డిపోలో శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. చీమల చిరంజీవి, ఆ మిషన్‌ను లీజుకు తీసుకొని నిర్వహిస్తున్నారు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఆ మొద్దులు అంటుకొని భారీ ఎత్తున మంటలు వ్యాపించాయి. పుట్టపర్తిలో ఉన్న ఫైర్ ఇంజన్ కు సమాచారం అందజేయడంతో వారు ఇక్కడికి వచ్చి ఆ మంటలను ఆర్పి వేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దాదాపు నాలుగు లక్షల దాకా నష్టం సంభవించిందని బాధితుడు తెలిపాడు.

దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణ సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర గుడిబండ : మండల కేంద్రంలో గల భవిత సెంటర్ నందు ప్రభుత్వం వారు అలిమికో కంపెనీ ద్వారా ఆరు మంది దివ్యాంగ పిల్లలకు ఉపకరణ సామాగ్రిని ఎంఈఓ లు గంగప్ప, రవిచంద్ర కుమార్ ల చేతులమీదుగా శనివారం అందజేశారు. ఈ క్రమంలో ఎంఈఓ గంగప్ప మాట్లాడుతూ వినికిడి లోపం గల పిల్లలకు వినికిడి యంత్రాలను, నడవలేని పిల్లలకు రోల్ లెటర్స్ ను, కూర్చోలేని పిల్లలకు సిపి కుర్చీలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని రకాలుగా వివిధ పథకాలతో పాటు విద్యకు సంబంధించి ప్రత్యేకంగా సేవలు అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గోవిందప్ప ,భవిత స్కూల్ టీచర్లు శెట్టివాణిశ్రీ ,సరస్వతి, మండల రిసోర్స్ వారి సిబ్బంది దివ్యంగుల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిని కలిసిన షేక్ సమీవుల్లా

విశాలాంధ్ర-నంబులపూలకుంట: విజయవాడలో బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలు రాష్ట్ర కార్యశాల కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరిని ఎస్ పి కుంట మండలానికి చెందిన కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అంబేద్కర్ సమ్మాన్ అభియాన్ -2025 జిల్లా కో-కన్వీనర్ షేక్ సమీవుల్లా మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించినట్లు తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రచారం చేయాలని ఆమె కోరారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 13, ఏప్రిల్ 2025

కసాపురంలో కల్యాణం.. కమనీయం

విశాలాంధ్ర, గుంతకల్: మండలంలోని కసాపురం గ్రామం లో లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలో చైత్ర పూర్ణిమ సందర్భంగా దేవస్థాన అర్చకులు స్వామి అమ్మవార్లకు ప్రసన్నాంజనేయ స్వామి విజయోత్సవాన్ని పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. ఆలయం రాశుల మంటపంలో సత్యనారాయణ స్వామి వ్రతం గుత్తి వడ్డే పోతు రెడ్డి శిరీష దంపతులు చేయించారు. ఆలయంలో పెళ్లిళ్లు తక్కువ ఖర్చుతో 500 మంది వరకు చేసుకునే వసతి ఉందని నిర్వాహకులు9 చెప్పారు. పెళ్లిళ్లు కాని వారు సంతానం లేని వారు ఆరోగ్యం ఆర్థిక లావాదేవీల సమస్యలు విద్యా ఉద్యోగం ఉపాధి కొరకు అనారోగ్య సమస్యలు ఉన్న శ్రీ లక్ష్మీనారాయణ స్వామి శాంతి కళ్యాణం ధనవంత్రి హెూమం, విశ్వక్సేన గణపతి హెూమం, కాశి నర్మదా శివలింగానికి అభిషేకాలు ఆంజనేయ స్వామి, గరుడ హెూమంబల్లి సర్ప నక్షత్ర దోష నివారణకు పూజలు హెూమాలు గోమాతకు ఒక ప్రత్యేక పూజలు చేస్తామన్నారు. పరశురాముడు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నారాయణస్వామి కాశీ విశ్వనాథ సాలాక్షి మాత అన్నపూర్ణేశ్వరి అమ్మ కృపాకటాక్షాలతో అన్న ప్రసాద వితరణ ఈరోజుకు 800 రోజులు అయినదని తెలపడానికి ఆనందిస్తూ దైవ దర్శనం భక్తులకు అన్న ప్రసాదం అందిస్తున్నామని చెప్పారు.

లయం సమాజం కోసమే వెలసినదని అందుకే ఇది అందరి దేవస్థానమని అన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు ,కౌసల్య, ఆదినారాయణ పాల్గొన్నారు.

వైభవం సంగమేశ్వరుడి కళ్యాణ మహెూత్సవం

విశాలాంధ్ర బొమ్మనహాల్:- మండలంలోని శింగానహళ్లి గ్రామ సమీపంలోని వేదావతి చిన్న, పెద్ద హగరి నదుల కలియు కూడలిలో వెలసిన సంగమేశ్వరస్వామి ఉత్సవాలల్లో భాగంగా శనివారం సంగమేశ్వరస్వామి కళ్యాణ మహెూత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తుల పాలిటి కొంగబంగారం రంగా సంగమేశ్వరుడు విరాజిల్లుతున్నారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా సంగమేశ్వరుడికి ఉత్సవాలను జరుపుతున్నారు. మండలంలోని వేదావతి నది ఒడ్డున వెలసిన సంగమేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా వేదపండితుల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు సంగమేశ్వరస్వామి విగ్రహాలను శింగానహళ్లి గ్రామం నుంచి ఊరేగింపుగా సంగమేశ్వరాలయంకు డబ్బు వ్యాయిద్యాల మధ్య ఊరేగిం పుగా తీసుకొచ్చారు. ఉదయం 10 గంటలకు స్వామివారికి రుద్రాభిషేకం, ఆకుపూజ నిర్వహించారు. అనంతరం సంగప్ప, సంగమ్మ కల్యాణ మహెూత్సవంను అత్యంత వైభవంగా నిర్వహించారు. రాత్రి 9 గంటలకు శింగానహళ్లి నుంచి ఉత్సవ సామాగ్రి ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకొనివచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, ఆలయ ధర్మకర్త బసవరాజు, సింగేపల్లి శివసాయిబాబా, బొంబాయిఈరన్న, దేవన్న పాల్గొన్నారు.

– నేడు సంగమేశ్వర స్వామి రథోత్సవం : ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సంగమేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రజలకు విద్యుత్ శాఖ శుభవార్త

:-అదనపులోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ

విశాలాంధ్ర-రొళ్ల: కొన్ని రోజులుగా టీవీల్లో,పేపర్లో, సోషల్ మీడియాలో అదనప లోడు క్రమబద్ధీకరణ, అదనపు లోడు క్రమబద్ధీకరణ, చేసుకోండని వస్తున్న ప్రకటనకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పిందని విద్యుత్ శాఖ ఏఈ నిజాముద్దీన్ తెలిపారు. ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే ఉందని తెలిపారు. అదనపులోడు అంటే సుమారుగా 10 సంవత్సరాల క్రితం,15 సంవత్సరాల క్రితం, లేదా ఐదు సంవత్సరాల క్రితం మన ఇంటి అవసరాల కోసం కొత్తగా విద్యుత్ కనెక్షన్లు తీసుకొన్నారు విద్యుత్ మీటర్ తీసుకునేటప్పుడు మా ఇంటికి ఇంత లోడు ఉంటుంది ఫ్రిజ్ ఫ్యాను టీవీ మోటార్స్ ఏసి ఉంటాయని గ్రహించకుండా విద్యుత్ కనెక్షన్ పొందారు.వాళ్ళు మీటర్ ఇచ్చారు,మనం బిగించుకున్నాం,,,ఇంత వరకు బాగానే ఉన్నా రోజులు గడిచే కొద్దీ మన అవసరాల కోసం ఇంట్లో మోటార్ వచ్చింది టీవీ ఫ్యాన్లు లైట్లు వస్తాయి,గ్రీజర్ వచ్చాయని ఆఖరుకి కొన్ని ఇళ్లల్లో ఏసి వచ్చిన తర్వాత బిల్లు 500 నుంచి 2000, 3000 దాకా పెరిగిందని బిల్లు చెల్లించారు కానీ గృహవిని యోగదారులు తీసుకున్న మీటర్ కి లోడ్ పర్మిషన్ ఎంత ,రెండు బల్బులు,మూడు బల్బులు,మీటర్ తీసుకున్నారు, ప్రస్తుతం వాడుతున్న లోడు పర్మిషన్ ఎంత,ఈ యొక్క తేడానే అదనపులోడు గా అభివర్ణించారు అనధికారంగా వాడుకున్న ఈ అదనపు లోడ్ వలన ట్రాన్స్ఫారం మీద లైన్స్ మీద సబ్ స్టేషన్ మీద లోడు పడుతున్నందున విద్యుత్తు శాఖకి అంచనాలకు మించి భారం పెరిగిందన్నారు దీంతో ట్రాన్స్ఫారం ఫెయిల్యూర్స్ అనధికార విద్యుత్ కోతలు అదే గ్రామంలో మన ట్రాన్స్ఫారం మీద ఇంత లోడు ఉంటుందని విద్యుత్ శాఖకి అంచనా ఉంటే ఈ సమస్యల నుండి ముందుగానే తాము జాగ్రత్త పడతామని తెలిపారు. అదనంగా ట్రాన్సుఫారం ఏర్పాటు చేయడం అవసరమైన విద్యుత్ లైన్ సమాకుర్చుకోవడానికి ఆస్కారం ఉంటుం దన్నారు. ఈ సమస్యను గమనించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలపై భారం పడకుండా 50 శాతం రాయితీ అదనపు లోడు క్రమబద్దీకరించే అవకాశం కల్పించిందన్నారు. తగినంత నాణ్యమైన విద్యుత్తుని ఇవ్వడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సహకరిస్తాయని ప్రజలు గమనించాలని సూచించారు.

పూలపల్లకిలో తుమ్మల మారమ్మ దేవి ఊరేగింపు ..

విశాలాంధ్ర, గుడిబండ : మండల కేంద్రంలో గత ఆరు రోజులుగా శ్రీ తుమ్మల మారమ్మ దేవి జాతర మహెూత్సవ కార్యక్రమం జరిగాయి ఈ క్రమంలో శనివారం జాతర చివరి రోజు కావడంతో మేళతాళాలతో నృత్యంములతో పూలపల్లకిలో పురవీధుల గుండా అమ్మవారిని మండల కేంద్రంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో గల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడిబియ్యం పసుపు కుంకుమ చీర పూలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనారు. ఈ క్రమంలో గుడిబండ పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

బుక్కపట్నంలో వైభవంగా లక్ష్మీనారాయణ స్వామి రథోత్సవం

విశాలాంధ్ర, బుక్కపట్నం.. : మండల కేంద్రంలోని అతి పురాతమైన లక్ష్మీనారాయణ స్వామి బ్రహెూత్సవాల్లో భాగంగా శనివారం లక్ష్మీనారాయణ స్వామి రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే లక్ష్మీనారాయణ స్వామికి అభిషేకాలు, పూజలు, యజ్ఞాలు, హెూమం ఆలయ ప్రధానార్చకులు హరి స్వామి, ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించి లక్ష్మీనారాయణ స్వామివారి ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించిన రథోత్సవం పై కొలువుదిరించారు. అనంతరం మడుగుతేరును హరినామ స్మరణల మధ్య కదిలించారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు హెూమం నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా భక్తులకు గ్రామ నివాసి పెయింటర్ వెంకటేష్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. రథోత్సవంలో పెద్ద సంఖ్యలు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఎస్ఐ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

జై భీమ్ ర్యాలీని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర పెనుకొండ : పెనుకొండ లోని రహదారులు భవనాలు అతిథి గృహంలో శనివారం, బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు న్యాయవాది శివరామకృష్ణ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు, రాజ్యాంగ అంబేద్కర్ జయంతి 14వ తేదీ సోమవారం జరగనున్నందున పేద ప్రజలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వారు సమాజంలో ఎంత వెనుకబడి ఉన్నందున చైతన్యం తీసుకురావడానికి సత్యసాయి జిల్లా ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి అనేక గ్రామాల నుంచి దళిత బహుజన ప్రేమికులు ఈ ర్యాలీని జయప్రదం చేసి చరిత్ర సృష్టించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా ఇంకా వెనకబడి ఉన్నామని మన హక్కులను మనం సాధించుకోవడానికి మెరుగైన జీవితాన్ని పొందటానికి కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ర్యాలీని విజయవంతం చేయటానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో రవి, బాబు, కదిరప్ప, నాగరాజు, ఆంద్రాస్, మూర్తి, కొల్లప్ప, హిందూపురం,మడకశిర, నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా అధ్యక్షుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

విశాలాంధ్ర, గోరంట్ల : తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కల్లుకుంట అంజనప్పకు గోరంట్ల పట్టణానికి చెందిన తెలుగు దేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ మరియు మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా లు హిందూపురం నియోజక వర్గం లోని కల్లుకుంట కు వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అలాగే భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో జన్మదినోత్సవాలతో పాటు ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించి, ఘనంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించి,ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భార్గవ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పాఠశాలలో ఇంటర్ ఫలితాలు అధ్వాన్నం

విశాలాంధ్ర-అగళి : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మోడల్ పాఠశాల ఉత్తీర్ణత అద్వానంగా ఉంది. ఫస్ట్ ఇయర్ లో 69 మందికి గాను 8 మంది ఉత్తీర్ణులైనారు. 61 మంది విద్యార్థులు ఫెయిల్ కాగా కేవలం 11.59 శాతం నమోదు అయినట్లు ప్రిన్సిపాల్ జాఫర్ తెలిపారు. సెకండ్ ఇయర్‌లో 70 మంది విద్యార్థులకుగాను 30 మంది ఉత్తీర్ణత కాగా 40 మంది విద్యార్థులు ఫెయిల్ కాగా ఇక్కడ 42.8 శాతం నమోదైంది. సెకండ్ ఇయర్ బైపీసీలో అనిత 804, సీఇసీ హేమలత 848, ఎంపీసీ నాగచంద్ 520 ఫస్ట్ ఇయర్‌లో బైపీసీ చందన 386, సీఇసీ అమృత 306 మార్కులు సాధించారు. పాఠశాలలో విద్యాబోధన మెరుగుపరచాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేసినప్పటికి ఆశించిన స్థాయిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచుకోలేకపోయారు.

బాల యేసు విద్యార్థుల విజయ కేతనం

విశాలాంధ్ర-హిందూపురం : ఇంటర్ మొదటి రెండవ సంవత్సర ఫలితాల్లో స్థానిక బాల యేసు జూనియర్ కళాశాల, హిందూ పురం విద్యార్థుల విజయ దుందుభి మోగిం చారు. విజేతగా నిలిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ యం.సౌరిరెడ్డి, చైర్మన్ యం.బలరామి రెడ్డి, కరస్పాండెంట్ యం.బాల ప్రతాప రెడ్డి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. ఇంటర్‌లో సీనియర్ విద్యార్థుల ఫలితాలు.. సీనియర్ ఎంపిసిలో బి.షీమా సాదియా 988/1000, యస్. ప్రహర్ష 983/1000 సాధించారు. సీనియర్ బైపిసిలో శ్రీ లాస్య 946/1000, జ్యోతి డో రిస్ 930/1000లతో విజయం సాధించారు. సీనియర్ ఇంటర్‌లో డి.డింపుల్ 937/1000 సాధించారు. జూనియర్ ఎంపీసీలో ఎస్.హేమ 462/470, ఎం.శ్రావణి 459/470, యశస్విని 457/470, జూనియర్ బైపీసీలో జి.అమూల్య 419 వచ్చాయి.

జిల్లాలో మొదటి స్థానంలో అమలాపురం ప్రభుత్వ జూ.కళాశాల

విశాలాంధ్ర, ధర్మవరం : అమలాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల 78 శాతం ఉత్తీర్ణతతో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిం దని శనివారం ఇంటర్ విద్యాధికారి రఘునాథరెడ్డి తెలిపారు. ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల 17 శాతంతో చివరి స్థానంలో ఉందన్నారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఆమడుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల 100 శాతం ఫలితాలతో జిల్లాలలో మొదటి స్థానంలో, ధర్మవరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల 44 శాతము జిల్లాలో చివరి స్థానంలో నిలిచిందన్నారు. ఒకేషనల్ కోర్సుల్లో ప్రథమ సంవత్సర ఫలితాల్లో కదిరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల 81 శాతం, జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిం దన్నారు. కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల 52 శాతంతో జిల్లాలో చివరి స్థానంలో నిలిచిందని తెలిపారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే కొంతశాతం ఉత్తీర్ణత పెరిగిందని తెలిపారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ..

విశాలాంధ్ర ధర్మవరం : ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ కార్నర్ ప్యాకెట్లను యువర్స్ ఫౌండేషన్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సాయినగర్ వారి ఆధ్వర్యంలో శనివారం డిపో మేనేజర్ సత్యనారాయణ, డిప్యూటీ డీఎంహెచ్వో సెల్వియా సల్మాన్ చేతుల మీదుగా అందజేశారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ సెల్వియా సాల్మాన్ యువర్స్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు పీలా నాగేంద్ర, కార్యదర్శి గరే రమేష్‌బాబు చార్టెడ్ ప్రెసిడెంట్ పోలా ప్రభాకర్, కౌన్సిలర్ కేత లోకేష్, సత్రశాల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మంచి ఎంపిక అద్భుత భవితకు పునాది

విశాలాంధ్ర, ధర్మవరం : 10వ తరగతి పూర్తి చేసిన తర్వాత విద్యార్థులు చేసుకునే ఎంపిక వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు నిర్మిస్తుందని బీఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రాంప్రసాద్ తెలిపారు. శనివారం రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఉచిత పాలిసెట్ శిక్షణా తరగతులలో భాగంగా ఉచిత మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ హర్ష వర్ధన్ మాట్లాడుతూ కళాశాల స్థాపించి 20 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం ఈ ఉచిత శిక్షణ కార్యక్రమానికి 170 మందికిపైగా విద్యార్థులు ఉపయోగించు కుంటున్నారు అని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ కామర్స్ లెక్చరర్ కృష్ణయ్య కళాశాల ఇన్చార్జి రమేష్,బియస్సార్ స్కూల్ ఫిజిక్స్ టీచర్ నాగరాజు, కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ నాగరాజు, శిరీష విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న ఉద్దేశంతోనే గరుడ సేవలు

విశాలాంధ్ర ధర్మవరం : రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ఆకాం క్షిస్తూ పౌర్ణమి గరుడ సేవలను నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో వెంకటేశులు, అడ్హక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ తెలిపారు. శనివారం పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో సాయంత్రం పౌర్ణమి గరుడ సేవను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఆడ హక్కు చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని సేవాకర్తలుగా కీర్తిశేషులు సరిసేపల్లి సత్యనారా యణ, భార్య లక్ష్మి, కుటుంబ సభ్యులు భావన, కార్తీక్, విహాన్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. తొలుత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో ఆశీస్సులు చేశారు. అర్చకులు కోనేరా చార్యులు, మకరంద బాబు, భానుప్రకాష్, చక్రధర్లు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారికి వివిధ పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి చైర్మన్, సేవాకర్తలు కలిసి పల్లకిని లాగారు. అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్లపుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు అందరిని ఆకట్టుకున్నాయి.

బ్లూమూన్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర కదిరి టౌన్ : ఇంటర్మీడియట్ ఫలితాలలో కదిరి బ్లూ మూన్ ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. స్టేట్ ర్యాంకులు సాధించి విద్యార్థులు సత్తా చాటారు. బైపీసీ, సిఈసి ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో తేజ వర్ధన్, పి. సబహత్ ఎం. నికిత భాయి స్టేట్ ర్యాంకులు సాధించారు. ఎంపీసీ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో కదిరి టౌన్ మొదటి స్థానంలో మరోసారి బ్లూ మూన్ విద్యార్థులు నిలిచారు. వారిలో ఎన్. భువనేష్, ఆర్,మైథిలి. ఎన్ .తేజస్విని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టౌన్ మొదటి స్థానాల్లో నిలిచారు. ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో సభాహత్ 1000 మార్కులకు గాను 985, బుస ఫిర్దోస్ 952, ఎస్ కె అఫ్రా,931, రెడ్డి మన్విత 923 టి.నందిని 916 మార్కులు సాధించారు ఎంపీసీ విభాగంలో ఆర్ మైథిలి 1000 మార్కులకు గాను 963, ఎన్ తేజస్విని 960, ఎం సాయి చరివిత 956, సిహబ 951, మేఘన 938, సారియా సాదిక్ 928 ఎం సంధాని 927, ఎస్ సానియా 924, సిఈసి విభాగంలో ఎం నికితభాయి 1000 మార్కులకు గాను 964, పిఎస్ నాజియా 947, ఎస్.శ్రీలత 939 ఎస్దాని 934, మందాకిని 924 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సర బైపిసి విభాగంలో ఎస్ అఖిల 440 మార్కులకు గాను 411,అప్స మహిన్ 403 సారా సృజన్ భాయ్ 396, రియా పరహిన్ 394 ఎంపీసీ విభాగంలో భువనేష్ 470 మార్కులకు గాను 461, సాయి లహరి 452, కే మోక్ష 449, రెడ్డి షాకీర్ 444 మార్కులు సాధించారు. సిఈసి విభాగంలో 500 మార్కులకు గాను తేజ వర్ధన్ 475,అజీజ 431, నిక్షయ్ 408 మార్కులు సాధించి సత్తా చాటారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల అన్ని గ్రూపులలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించారు. బ్లూ మూన్ విద్యాసంస్థల అధినేత ఎం శివశంకర్ హర్షం వ్యక్తం చేశారు.

యూటీఎఫ్ చైతన్య సదస్సును విజయవంతం చేయండి..

రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి

విశాలాంధ్ర, ధర్మవరం : 12వ పిఆర్‌సి సాధన కోసమై కర్నూలు నగరంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రాంతీయ చైతన్య సదస్సులో సత్యసాయి జిల్లా నుండి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యా యులు పెద్దఎత్తున పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. వీటికి సంబంధించిన ఆహ్వాన కరపత్రాలను ధర్మ వరం పట్టణంలోని స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో నాయకు లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని, ఒకవేళ కమిషన్ ఏర్పాటు ఆలస్యమయ్యే పక్షంలో ఉద్యోగులకు 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న డి.ఏ.లను విడుదల చేయాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని,

మెమో 57 ప్రకారం సెప్టెంబర్ 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన 11 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.

ఈ సదస్సు ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయబోతున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు రామకృష్ణ నాయక్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక హరికృష్ణ, సత్యసాయి జిల్లా మున్సిపల్ కన్వీనర్ బిల్లే రామాంజనే యులు, హరిశంకర్, అంజనేయులు, రామాంజనేయులు, ప్రదీప్, మొహిని ద్దీన్, బాలాజీ, యూనస్, ఇర్ఫాన్ అలి, ఇలియాజ్ పాల్గొన్నారు.

చిక్కనేశ్వర స్వామి వారి చిన్న ఉత్సవం

విశాలాంధ్ర కనేకల్ : కనేకల్ గ్రామంలో వెలిసిన కలయుగ ప్రత్యక్ష దైవం శ్రీ చిక్కనేశ్వర స్వామి రథోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నారు .దీని సందర్భంగా శనివారం సాయంత్రం శ్రీ చిక్కనేశ్వర స్వామి ఉత్సవమూర్తిని ఉత్సవం పై కనేకల్ పట్టణలోని ప్రధాన విధుల గుండా అంగరంగ వైభవంగా బాణా సంచా పేలుస్తూ మేళ తాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. శ్రీ చిక్కనేశ్వర స్వామి మూల విరాట్ స్థిర ప్రతిష్ట చేశారు , భక్తులే ఆ ఉత్సావం దగ్గరకు వచ్చి చిక్కనేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు అందరూ భక్తుల కోసం దేవుడే ఉత్సవమూర్తిగా వారి ఇంటి ముంగిట వెళ్లి దేవాలయానికి రాని భక్తులకు దర్శనమిస్తుంటాడని భక్తుల విశ్వాసం. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ప్రసాద్‌రెడ్డి,వేలూరు మరియప్ప, ముత్తుస్వామి ,వీరశ్ స్వామి, కృష్ణారెడ్డి, వెంకటేశులు, ప్రసాద్, మంజునాథ, పొన్నూరు స్వామి, గోవిందు, ముక్కన్న తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కలిసిన డాక్టర్ గోపీనాథ్..

విశాలాంధ్ర పెనుకొండ : పెనుకొండ పట్టణానికి చెందిన డాక్టర్ గోపీనాథ్, శనివారం భారతీయ జనతా పార్టీ విజయవాడలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు రాష్ట్ర కార్యశాల కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి వారి ఆశీస్సులు పొందడం జరిగిందని డాక్టర్ గోపీనాథ్ తెలిపారు, బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కేంద్రంలో ప్రభుత్వం చేస్తున్నటువంటి పథకాలు అభివృద్ధి పనులను ప్రజల ముంగిట ఉంచాల్సిన బాధ్యత కార్యకర్తల మీద ఉందని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలులో పరుస్తున్న పథకాలు గురించి వివరించాలని కోరారని తెలిపారు.

జై భీమ్ ర్యాలీని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రొళ్ల : ఈనెల 14న డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పెనుకొండలో హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో జై భీమ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. మండలంలో ఉన్న దళిత సోదరులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శనివారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో జై భీమ్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల దళిత నాయకులు మంజునాథ్, మూర్తి తిప్పేహనుమ, తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల పిడుగులు..

-కొత్తూరులో ఆవు, ఎద్దు మృతి

విశాలాంధ్ర బొమ్మనహాల్.. : మండలంలోని వేరువేరు చోట పిడుగులు పడ్డాయి. ఆవు, ఎద్దు మృత్యువాత పడ్డాయి. వివరాల మేరకు కురవల్లి, కొత్తూరు గ్రామాలలో శనివారం సాయంత్రం పిడుగులు పడ్డాయి. కురవల్లి గ్రామంలో ఓబులేష్ ఇంటి వద్ద టెంకాయ చెట్టుపై పిడుగు పడగా మంటలు వ్యాపించాయి. దీంతో వెంటనే స్థానికులు మంటలు ఆర్పారు. ఇంటి పై పడకుండా టెంకాయ చెట్టు పై పడి ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని కొత్తూరు గ్రామంలో రుద్రయ్య కు గ్రామానికి చెందిన ఆవు, ఎద్దులను రోజు మాదిరిగానే దొడ్డిలో కట్టేసి ఉంచారు. శనివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడింది. అంతలోనే పిడుగు పడటంతో ఆ రెండు పశువులు మృత్యువాత పడ్డాయి. ఆ ఎద్దు విలువ రూ.80 వేలు, ఆవుకు విలువ రూ.40 వేలు ఉంటుందని బాధితుడు రైతు రుద్రయ్య తెలిపారు.

కళ్యాణోత్సవానికి హాజరైన టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు

విశాలాంధ్ర, యాడికి : పెద్దపప్పూరు మండలం అశ్వర్థం పుణ్యక్షేత్రంలో శనివారం యాడికి టిడిపి నాయకుడు గుండా నారాయణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీచక్ర భీమ లింగేశ్వర స్వామి, శ్రీ అశ్వర్థ నారాయణ స్వామి కళ్యాణోత్సవానికి యాడికి మండల టిడిపి కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, టిడిపి నాయకులు హాజరయ్యారు. అనంతరం స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి పూల హారాలు శాలువాలతో రుద్రమ నాయుడిని ఘనంగా సత్కరించారు.. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసింహ చౌదరి, తెలుగు యువత నాయకుడు నీలకంఠరెడ్డి, బోగేష్ నాయుడు, శ్రీరామ షాపు యజమానులు రామిరెడ్డి కుండా లక్ష్మీనారాయణ, కాకతీయ శివప్రసాద్ పాల్గొన్నారు.

జోడి లింగాల సంగమేశ్వర స్వామి రథోత్సవానికి నలమూలల నుండి భక్తులు హాజరు..

విశాలాంధ్ర, కూడేరు : కూడేరు గ్రామంలో దక్షిణ భారత దేశంలోనే మహా పుణ్యక్షేత్రమైన జోడి లింగాల సంగమేశ్వర స్వామి పార్వతీ పరమేశ్వరులు, ప్రత్యక్ష దైవముగా నమ్ముకున్న భక్తులకు కొంగు బంగారం లాగా కోర్కెల నెరవేర్చే శ్రీ సంగమేశ్వర స్వామి జోడి లింగాల సంగమేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా శనివారం నిర్వహించారు.. ఉదయం మడుగు తేరు సాయంత్రం రథోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా నలమూలల నుండి కాక తమిళనాడు ఆంధ్ర కర్ణాటక రాష్ట్రం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అధికారి రమేష్ బాబు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర. కొత్తచెరువు. మండల పరిధిలోనే బండ్లపల్లి గ్రామానికి చెందిన బండి వినోద్ కుమార్తె రిషిక9 సంవత్సరాలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది వీరి కుటుంబాన్ని పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, వారి ఇంటి వద్దకు వెళ్లి ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు. పార్టీ మీకు అండగా ఉంటుందన్నారు. అదే గ్రామానికి చెందిన గంగన్న, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకొని వారి ఇంటి వద్దకు వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గీతాబాయి,వైసిపి నాయకులు వాల్మీకి శంకర్, రెడ్డప్ప రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.